# చాలదా హరి నామ సౌఖ్యామృతము తమకు

అన్నమాచార్య

చాలదా హరి నామ సౌఖ్యామృతము తమకు
చాలదా హిత పైన చవులెల్ల నొసగ ॥

ఇది ఒకటి హరి నామ మింతైన చాలదా
చెదరకి జన్మముల చెరలు విడిపించ
మది నొకటె హరినామ మంత్రమది చాలదా
పది వేల నరక కూపముల సడలింప ॥

కల దొకటి హరి నామ కనకాద్రి చాలదా
తొలగు మని దారిద్ర్య దోషంబు చెరచ
తెలి వొకటి హరి నామ దీప మది చాలదా
కలుశంపు కఠిన చీకటి పార ద్రోల ॥

తగు వేంకటేశు కీర్తన మొకటి చాలదా
జగములో కల్ప భూజంబు వలె నుండ
సొగసి ఈ విభుని దాసుల కరుణ చాలదా
నగవు చూపులను వున్నత మెపుడు జూప ॥